కథ

# ఫ్యాషన్స్

షాహీన్

"లక్ష్మిగారూ! ఏవండోయ్ లక్ష్మిగారూ!" అంటూ కంగారుపడుతూ లోనికొచ్చింది జలజాక్షి.

"ఆ.....వచ్చే.....వచ్చే....." అంటూ గబగబా వంటింట్లోనుండి వచ్చింది మహాలక్ష్మి.

"మీ అమ్మాయి సికిందరాబాద్ నుండి వచ్చిందటగా?" ఆరా తీసింది.

"అవునండి!"

"పరీక్షలైపోయాయా?"

"అవునండీ! అయిపోవడంవల్లే హాస్టల్ ఖాళీ చేసి వచ్చేసింది!"

"అలాగా! ఏదీ ఒక్కసారి రమ్మనమనండి! అసలు మీ అమ్మాయిని చూద్దామనే వచ్చాను!"

"అలాగా!" అని "భావనా! అమ్మాయ్ భావనా!" అంటూ పిలిచింది.

"వస్తున్నానమ్మా" అంటూ చాలా సింపుల్‌గా వున్న ఒకమ్మాయి వచ్చి ఆమె ఎవరంటూ ప్రశ్నార్థకంగా ముఖం పెట్టిన ఆమెకు " పక్క వీధిలో జలజాక్షిగారు వున్నారని అన్నానే ఆవిడే ఈవిడ!" అంది మహాలక్ష్మి.

"ఓహో!" అని ఆమెకు నమస్కారం చేసింది భావన.

"ఈ అమ్మాయి మీ అమ్మాయే?" మరింత ఆశ్చర్యపోతూ అడిగింది జలజాక్షి.

"అవునండి! మా అమ్మాయి భావన! ఏవండీ అలా అడుగుతున్నారు?" ఈసారి మహాలక్ష్మి ఆశ్చర్యపోయింది.

"అహ! ఏవీకాదు! ఈనాడు పిల్లలకుండవలసిన లక్షణాలేవీ మీ అమ్మాయిలో లేకపోతేనూ?" దీర్ఘం తీసింది.

"అంటే?" వింతగా అడిగింది.

"అంటే ఏవుందండీ? నేటి యువతీ యువకులు చూడండి ఎంత స్టైల్‌గా, ఫ్యాషనబుల్‌గా తయారౌతున్నారో? అసలలాంటి లక్షణం ఒక్కటి కూడా కన్పించడం లేదేవిటండీ మీ అమ్మాయిలో?" అని భావన వద్ద కెళ్లి "అమ్మాయ్? నువ్వేమీ అనుకోనంటే ఓ మాట చెబుతాను! ఏవీ అనుకోవు కదా?" అని ప్రశ్నించింది.

"ఏవీ అనుకోనులెండి!" అంది భావన నవ్వుతూ. అప్పుడే పరిచయమైన వ్యక్తి అలా కలుపుగోలుగా మాట్లాడ్డం ఆశ్చర్యంగా అన్పించింది.

ఆమె కలా అలవాటేమో అని సమాధానపరచుకుంది.

"మరేమీ లేదు! నీ చదువు అయిపోయినట్లే కదా! అందుకని నీకో సంబంధం చూసాను. కుర్రాడు ఎమ్.టెక్ చేసి అసిస్టెంట్ ఇంజనీరుగా స్టీల్ ప్లాంట్‌లో పని చేస్తున్నాడు. నీ కిష్టమైతే వాళ్లను పెళ్లి చూపులకు రమ్మంటూ ఆహ్వానిస్తాను. నువ్వు కూడా చదువుకున్నదానివి. అందులోనూ బి.ఇ చదివిన దానివి!

కాబట్టి నీక్కూడా ఈ విషయం తెలిసే వుంటుంది....." అని అర్థోక్తిగా ఆగిపోయింది.

"ఏ విషయం?"

"అదేనమ్మా! నేడు ఫ్యాషన్‌ల కాలమైపోయింది. వీధికో బ్యూటీ పార్లర్‌లు వెలిసిపోతున్నాయ్! అమ్మాయెంత చదువుకుని, ఉద్యోగం చేసి, ఆర్థికంగా బాగున్నా, కొత్త స్టైల్‌గా లేకపోతే ఆమెను పెళ్లాడ్డానికెవరూ ముందుకు రావడంలేదు తెలుసా?" అని అడిగింది.

"అయితే నన్నేం చేయమంటారు?" ఘాటుగా అడిగింది.

"అదిగో! నీక్కోపం వచ్చేసింది. నువ్విలా అంటే ఇంక నేనేం అనగలను?" అంది జలజాక్షి.

అక్కడే వుండి అన్నీ వింటున్న మహాలక్ష్మి " అబ్బే! అమ్మాయేవీ కోపంగా అనలేదండి! ఏదో చిన్నతనం! మీరు మరోలా భావించకండి!" అంది.

"మీరే చెప్పండి లక్ష్మిగారూ! నేనన్న దాంట్లో తప్పేమైనా వుందా? మీ పక్కింటి పంకజాక్షి కూతురికి నేనే కదండి సంబంధం సెటిల్ చేసింది. ఆ అమ్మాయి ఎలా ఉండేది? ఎలా తయారు చేసి చూపించాను? అంతే. పెళ్లైపోయింది. మరి మీ వెనకింటి వెంకటలక్ష్మిగారి అమ్మాయికీ అంతే! మీ ఎదురింటి ఏడుకొండలంగారి అమ్మాయికీ అలాగే సెటిల్ చేసాను. మీకు తెలుసుకదా? ఏదో మీ అమ్మాయి బాగా చదువుకుంది. మంచి సంబంధం చూద్దాం అనుకుంటూంటే ఈ సంబంధం నా దృష్టిలో కొచ్చింది. మీకు చెప్పిపోదామని వచ్చాను"

"మీరు అమ్మాయి మాటలేవీ పట్టించుకోకండి! ఆ సంబంధం తీసుకురండి" అని చెప్పి పంపింది మహాలక్ష్మి.

అలాగేనంటూ వెళ్లిపోయిందామె.

* * * * * *

ఆరోజు మళ్లీ వాళ్లింటికొచ్చిన జలజాక్షిని కూర్చోబెట్టి విషయం అడిగింది మహాలక్ష్మి.

"నేను చెప్తానండి! వాళ్లు మీ అమ్మాయిని చూడ్డానికి రేపు అయిదింటికి వస్తామన్నారు!" అని చెప్పి వెళ్లిపోయింది.

* * * * * *

మరునాడు అన్నీ తెప్పించి రెడీగా ఉంచారా దంపతులు. నాల్గింటికే జలజాక్షి వచ్చేసింది.

"ఏదండీ! వాళ్లు రాలేదా?" అడిగింది మహాలక్ష్మి.

"నిన్న నేను వాళ్లకి మీ అడ్రస్ ఇచ్చి వచ్చానండి! మీ అమ్మాయి సంగతి నాకు తెలిసింది కదా! అందుకే ఓ గంట ముందు వచ్చాను. ఏదీ మీ అమ్మాయి ఏం చేస్తోంది?" అంటూ గబగబా లోనికొచ్చింది. అక్కడ 'రీడర్స్ డైజెస్ట్' చదువుతున్న భావనను చూసి "అయ్యొయ్యో! ఇదేంటి భావనా? ఇంకా ఇలాగే కూర్చున్నావా? అని ఆశ్చర్యపోతూ అడిగింది.

"తయారయ్యే వున్నాను కదా ఆంటీ!" అంది భావన.

"ఇది తయారవ్వడమా?" అని ఆశ్చర్యంగా అడిగింది.

ఈసారి ఆశ్చర్యపోవడం భావన వంతైంది. "ఇంకా ఎలా తయారవ్వాలి ఆంటీ?" అంది భావన తన వంక తాను చూసుకుంటూ.

భావన ఎరుపు రంగుకు చిలకాకుపచ్చ బోర్డర్


వున్న కంచి పట్టుచీర కట్టుకుంది. చెవులకు ముత్యాల జూకాలు, మెళ్లో రెండు పేటల ముత్యాల గొలుసు, ఒక చేతికి రెండు ముత్యాల గాజులు, ఒక చేతికి వాచ్ పెట్టుకుంది. ఒంటి జడ వేసి రెండు మూరల కనకాంబరాలు పెట్టుకుంది. అంతకంటే బాగా ఇంకా ఎలా తయారవ్వాలో అర్థం కాలేదు. అందుకే ఆశ్చర్యపోయింది. జలజాక్షి తను తెచ్చిన సామానంతా బయటకు తీసి " చూడు భావనా! మళ్లీ చెబుతున్నాను! నువ్వు చదువుకున్నదానివి! అందులోను జంట నగరాలలో ఒకటైన సికిందరాబాద్‌లో చదివిన దానివి! చెబితే అర్థం చేసుకోగలవనే అనుకుంటున్నాను. ముందు కూడా చెప్పాను. ఈ రోజుల్లో నూటికి తొంభై మంది యువకులు స్టైల్‌గా, ఫ్యాషనబుల్‌గా ఇంకా చెప్పాలంటే మోడ్రన్‌గా వుండే అమ్మాయిలనే ఇష్టపడుతున్నారు. కాబట్టి నువ్వీ చీర తీసేసి నేను తెచ్చిన డ్రస్ వేసుకో! ఇకపోతే నీ ముఖాన్ని నా చేతుల్లో పెట్టావంటే నువ్వు నువ్వేనా అని ఆశ్చర్యపోయేలా నిన్ను తయారు చేస్తాను" అంటూ మేకప్ సామాగ్రి తీసింది.

"ఇది బుగ్గలకు రాస్తే నీ బుగ్గలు గులాబీ మొగ్గల్లా తయారవుతాయి. నువ్వేసుకున్న డ్రస్ రంగుకు మ్యాచ్ అయ్యే కలర్ నీ కనురెప్పల మీద రాస్తాను. కనురెప్పల మీద ఐబ్రోస్ మీద ఈ చమ్కీ రాస్తాను. నువ్వు కళ్లు వాలిస్తే చాలు అవతలి వాళ్ల కళ్లు జిగేల్ మంటాయి. ఆ......ఇంకా.....ఈ జడ......ఇక్కడికి కత్తిరించేస్తే" అని పట్టుకోబోయే సరికి ....."" ఆంటీ......ఏవిటి మీరు చేస్తున్నది?" కొంచెం కోపంగా అడిగింది భావన.

"ముందు నీ సగం జుట్టుని అందంగా కత్తిరిస్తే అవి ముఖంమీద పడుతుంటే వాటిని వెనక్కి తోసుకుంటూంటే అదో అందం! అసలు నీకేవీ తెలిసినట్లులేదే?" అంది.

"చూడండాంటీ........."అంటూ భావన చెప్పేలోగా మహాలక్ష్మి వచ్చి "ఊరుకో భావనా! పెద్దావిడ........ ...ఆవిడ చెప్పినట్లు విను!" అని కసిరింది.

"అమ్మా! నువ్వూరుకో!" అని తల్లిని గదిమి "ఆంటీ! మీరన్నట్లు ఈ రోజుల్లో మోడ్రన్‌గా తయారయ్యే యువతులూ వున్నారు. అలాంటి అమ్మాయిలనిష్టపడే యువకులు చాలా మందే వున్నారు. కానీ ఎవరిష్టం వారిది! కొందరికి మోడ్రన్‌గా తయారవ్వాలని వుంటుంది. కొందరికి సింపుల్‌గా తయారవ్వాలని వుంటుంది. అవి వారి





## స్రిమాన్
## డేట్లు ఖాళీ అట!

**త**నని కావాలనుకున్న నిర్మాతలూ, దర్శకులూ డైరెక్ట్‌గా కాంటాక్ట్ చేస్తే డేట్లు ఇస్తానని చెబుతోంది చక్కటి అవయవ సంపద వున్న స్రిమాన్. తెలుగులో బిజీ అనుకుని హిందీ వాళ్ళు, హిందీలో బిజీ అనుకుని తెలుగు వాళ్ళు ఈ మధ్య ఛాన్సులివ్వడం తగ్గించేశారట! అలాగే రేటు విషయం దగ్గర కూడా తానేమీ పేచీ పెట్టే రకం కాదని చెబ్తోంది.

ఇష్టాయిష్టాలను బట్టి వుంటుంది. అలాగే మీరన్నట్లు అందరూ ఒకేలా వుండరు. సింపుల్‌గా వుండే అమ్మాయిలనిష్టపడే అబ్బాయిలు ఉంటారు. కానీ ఇక్కడ ఒక్కటి గుర్తుంచుకోండి ఆంటీ! ఎవరికో ఇష్టం కలిగేలా నేను తయారవ్వను! నా మనసుకు నచ్చినట్లుగానే నేను తయారౌతాను గానీ వేరొకరి ఇష్టానుసారంగా, వారి అభిరుచికి తగ్గట్టుగా నేను తయారవ్వను! ఈరోజు అతనికిష్టమని మోడ్రన్‌గా వుండేట్టు తయారై, రేప్పొద్దున అది నచ్చలేదని మరో వేషం వేయమంటే వేయను! నేనూ చదువుకున్నదాన్ని! నాకూ ఓ వ్యక్తిత్వం వుంది. నాకిలాగే త యారవ్వడం ఇష్టం! ఇలాగే తయారవుతాను. అంతేగానీ నా వ్యక్తిత్వానికి విరుద్ధంగా నా మనస్తత్వానికి వ్యతిరేకంగా నేను తయారవ్వలేను! నేనిలాగే వాళ్ల కిష్టపడితే చేసుకుంటారు లేకపోతే లేదు. అంతేగానీ వాళ్లకోసం నా ఇష్టాలను, అభిప్రాయలను, అభిరుచులను మార్చుకోవలసిన అవసరం ఎంత మాత్రం లేదని నా కనిపిస్తోంది. మీ మనసుని నొ. ప్పించేట్టు మాట్లాడితే ఐ యామ్ సారీ ఆంటీ! ఐ యామ్ ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ! అంటూ పక్కగదిలో కెళ్లిపోయింది.

నిశ్చేష్టురాలిగా నిలబడిపోయారు. అంతలో కాలింగ్ బెల్ మోగింది. జలజాక్షి తేరుకుని గబగబా వెళ్లి తలుపు తెరిచింది. తలుపు తెరుస్తూనే మళ్లీ షాక్ కొట్టినట్లు అలా నిలబడిపోయింది. ఎదురుగా పెళ్లికొడుకు నిలబడివున్నాడు. ఒక నిమిషం తర్వాత తనను తాను సంభాళించుకుని "మీరొక్కరే వచ్చారు?" ప్రశ్నార్థకంగా ముఖం పెట్టింది.

"అసలు జరిగిందేవిటంటేనండీ..........నాకీ రోజు ఆఫీసులో మీటింగ్ వుండడంతో ఆఫీసునుండి డైరెక్ట్‌గా ఇక్కడికే వచ్చేస్తానని ఇంటికి రావడం వీలుపడదని ఈ ఇంటి అడ్రస్ తీసుకున్నానండీ! కానీ లాస్ట్‌మినిట్‌లో మీటింగ్ క్యాన్సిల్ అయింది. ఇంటి కెళ్లినా మా పేరెంట్స్ బయలుదేరిపోయి వుంటారని డైరెక్ట్‌గా ఇక్కడికే వచ్చేసాను! వాళ్లు కూడా వస్తూ ఉంటారు!" అన్నాడు.

"ఓ! అయితే రండి! లోపలికి రండి!" అంటూ ఆహ్వానించి మహాలక్ష్మి ఆమె భర్తను పెళ్లికొడుక్కి పరిచయం చేసింది.

పది నిమిషాల తర్వాత అతని పేరెంట్స్ కూడా వచ్చారు. వాళ్లని కూడా పరిచయం చేసింది జలజాక్షి.

ఫలహారాలు తెచ్చిపెడితే కతికితే అతకదని చెప్పారు. అమ్మాయిని చూపమన్నారు.

మహాలక్ష్మి లోనికొచ్చి "భావనా! అయిందేదో అయిపోయింది. వాళ్లడిగే ప్రశ్నలకైనా సరిగ్గా వినయంగా సమాధానం చెప్పు!" అంది

అలాగేనంటూ తల ఊపింది భావన.

భావన వచ్చాక " నీ పేరేమిటమ్మాయ్!" అడిగింది పెళ్లి కొడుకైన హర్షవర్ధన్ తల్లి.



"భావనండీ" అంది భావన.

"చదువుకున్నావు కదమ్మా! మరి వంటా వార్పూ ఏమైనా వచ్చా?"

"మొన్ననే కదండీ వచ్చింది. ఇప్పడిప్పడే నేర్చుకుంటోంది అంది మహాలక్ష్మి."

"నువ్వేమైనా అడుగుతావా హర్షా?" అడిగింది.

"లేదమ్మా!" అనేశాడు పొడిగా పెళ్లికొడుకు.

"మేం వెళ్లి కబురు చేస్తాం!" అని వెళ్లిపోయారు వాళ్లు.

వాళ్లు వెళ్లిపోయాక జలజాక్షి "నేననుకున్నంతా జరిగింది లక్ష్మిగారూ! మీ అమ్మాయికి ముందే చెప్పాను. నేను చెప్పినట్లు తయారైతే ఎంత బాగుండేది. వాళ్లు మీ అమ్మాయి నచ్చిందని ముహూర్తం పెట్టుకుందామని అనేవారు. ఆ పెళ్లికొడుకు పట్టుపట్టుకూర్చుంటే ఇంకేం చేస్తారు? పరిస్థితుల కనుగుణంగా కాలానికనుగుణంగా మనమూ మారాలి. నేనెన్ని సంబంధాలు సెటిల్ చేసానో మీకు తెలును!అంత మంచి సంబంధం కావటం. మీ అమ్మాయి మూర్ఖత్వం వల్లే తప్పిపోబోతోంది! ఇప్పటికైనా మించిపోయింది లేదు. మీ అమ్మాయిని ఈ రోజులకనుగుణంగా మారమని చెప్పండి" అంటూ తను తెచ్చిన వాటిని విసురుగా తీసుకుని కోపంగా వెళ్లిపోయింది.

ఆమె వెళ్లిన వెంటనే మహాలక్ష్మి "భావనా! నువ్వు చేసిన పని నాకేమీ నచ్చలేదే" అంది కోపంగా.

"ఏమిటమ్మా నచ్చనిది? ఆమె తెచ్చినవన్నీ వేసుకుని, వాటిని పూసుకుని, జుట్టు విరబోసుకుని వాళ్ల ముందు వెళ్లకపోవడమా? లేకపోతే సంసారపక్షంగా మన భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా వెళ్లడమా? ఏదమ్మా నీకు నచ్చనిది? అమ్మా! నువ్వావిడ మాటల్లో పడి అసలు మన సంస్కృతి సాంప్రదాయాన్నే మరిచిపోతున్నావ్!"

## సినిమాలు.
## లేకపోయినా...

**మ**మతా కులకర్ణి, సుమన్ రంగనాథ్.. వీళ్ళ గురించి వీళ్ళ కొలతల గురించి తెలీని వాళ్ళు వుండరు. ఎందుకంటే ఏ పత్రిక చూసినా వీళ్ళ అర్ధ నగ్న ఫోటోలు ప్రత్యక్షమవుతాయి. అడిగిన ప్రతి ప్రశ్నా సెక్స్ గురించయినా, మగాళ్ళతో ఉన్న లింకుల గురించయినా నిర్భయంగా సమాధానాలు చెబుతారు. అయినా ఏం లాభం? చూడ్డానికి అందరూ రెడీయే గాని, సినిమాలివ్వడానికి ఏ నిర్మాతా, దర్శకుడూ రాడే!

అంది భావన .కూడా కొపం॥·.

"వాళ్లు వెళ్లి ఏ విషయంమూ కబురు చేస్తారని అన్నారు దానికే ఇంత రాద్ధాంతం ఎందుకు?" అన్నారు అన్నీ వింటున్న భావన తండ్రిగారు.

"అమ్మాయిని అబ్బాయి ఏవీ అడగలేదు కదండి!"

"అయితే నచ్చనట్లేనా? లక్ష్మీ! నువ్వు హైరాన పడి మమ్మల్ని ఇబ్బంది పెట్టకు! అమ్మాయి చూస్తే పరీక్షలు వ్రాసి వచ్చి రెండ్రోజులు కాలేదు. ఇది మొట్టమొదటి సంబంధం! ఇది సెటిలవ్వకపోతే ఇంక ఊర్లో సంబంధాలేలేవా? ఏదో ఒకటి సెటిలవ్వదూ? ఒక్క సంబంధానికే ఇంత కంగారు పడిపోవడం ఎందుకు?" అన్నారు.

"అది కాదండీ! ఇది మనకన్ని విధాల తగిన సంబంధం! అబ్బాయి చాలా నెమ్మదస్తుడంట! తల్లిదండ్రులకి ఒక్కడే కొడుకు! అతని కంటే పెద్దవాళ్లైన అక్కల పెళ్లిళ్లు కూడా అయిపోయాయి. కాబట్టి కుటుంబ బరువు బాధ్యతలు కూడా లేవు. అబ్బాయికి తొందర్లో ప్రమోషన్ కూడా వస్తుందట! ఇంత మంచి సంబంధం వదులుకోవడం మన మూర్ఖత్వమే అవుతుంది" అంది కినుకుగా.

"లక్ష్మీ! ఇంకా టాపిక్ అక్కడికొదిలేయ్! మనమ్మాయికీ ఆ అబ్బాయికి రాసి పెట్టి వుంటే వాళ్లిద్దరికీ పెళ్లి జరుగుతుంది కాకపోతే లేదు"అని లోనికెళ్లిపోయారు.

* * * * * *

పెళ్లి చూపులు జరిగిన నాల్రోజుల తర్వాత ఒక ఉత్తరం భావన కొచ్చింది 'లోకల్' అని వుండడంతో తనకి ఊళ్లో ఉత్తరాలు వ్రాసే ఫ్రెండ్స్ ఎవరున్నారని ఆశ్చర్యపోతూ కవర్ విప్పింది భావన.

భావనగారికి,

నమస్సుమాంజలి! నేనెవరో అని ఆశ్చర్యపోతున్నారా? నేనండి! మిమ్మల్ని చూడ్డానికొచ్చిన పెళ్లికొడుకు హర్షవర్ధన్‌ని.

భావనగారూ! నాకే విషయమైనా సూటిగా చెప్పడం అలవాటు! నాకు మీరు నచ్చారు. అందుక్కారణం మీ అందం, చదువు, మీకున్న ఆస్తి అంతస్తులు కాదు! మీకున్న నిర్భయత్వం. మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల మీకున్న గౌరవం.

నేనారోజు పొరపాటుగా మీరు అంటున్న మాటలన్నీ వినడం తటస్థించింది. తలుపు చాటునుండి మాటలు వినడం తప్పే! కానీ ఆ పరిస్థితుల్లో పిలవడం మర్యాదగా వుండదని అన్పించి బయటే నిలబడిపోయాను. మీ మాటల ద్వారా మీ వ్యక్తిత్వం, ఆత్మాభిమానం, మనస్తత్వం, నడవడిక, సత్ప్రవర్తన, మంచి సుగుణం...అన్నీ...అన్నీ... తెలిసాయి!

ప్రతీది అనుకరించడం నేటి యువతీ యువకులకు ఒక ఫ్యాషనైపోయింది. అవి తమకు నప్పుతాయో నప్పవో తెలియక వాటిని అనుకరించడమే ధ్యేయంగా పెట్టుకున్నారు.

భావనగారూ! నేను ఎలాంటి లక్షణాలనైతే ఇష్టపడతానో ఆ లక్షణాలన్నీ మీలో వున్నాయి! అలాంటి అమ్మాయిని కానీ కట్నం తీసుకోకుండా వివాహం చేసుకోవాలన్నదే నా కోరిక! అందుకే నేను మిమ్మల్ని వివాహం చేసుకోడానికి సిద్ధంగా వున్నాను. ఆరోజే ఈ విషయం చెప్పవచ్చు! కానీ మీక్కూడా ఇష్టం వుండాలి. మీక్కూడా ఆలోచించుకునేందుకు సమయం ఇవ్వాలి కదా అందుకే ఈ లెటర్!

మీకు నేనన్ని విధాల నచ్చితే మీరు నాకు లెటర్ వ్రాయండి! నేను మా పేరెంట్స్‌తో చెబుతాను. నా ఇష్టమే వాళ్లిష్టం! అదీకాక మీరు వాళ్లకు నచ్చేసారు. నా అభిప్రాయం ఏవిటని అడుగుతున్నారు. మీనుండి సమాధానం వచ్చిన తర్వాతే వాళ్లకు చెబుదామనుకుంటున్నాను.

మీ వద్ద నుండి శుభవార్త కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న

—హర్షవర్ధన్.

కింద అతని అడ్రస్ ఉంది.

అది చదివిన తర్వాత హర్షవర్ధన్ రూపం కళ్ల ముందు మెదిలింది. చదువు, ఉద్యోగం, సత్ప్రవర్తన, సంస్కారం, ఆదర్శం.........అన్నీ వున్న వరుడ్ని కాదనడం మూర్ఖత్వమే అవుతుంది అనుకుని ఆలోచించి చివరకు అతనికి సమాధానం వ్రాయడానికి ఉపక్రమించింది.

* * * * * *

నాల్గురోజుల అనంతరం జలజాక్షి గాభరాగా వచ్చింది. ఆమె ముఖంలో ఆనందం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది.

"లక్ష్మిగారూ......లక్ష్మిగారూ?" అంది ఆనందంగా.

"ఏవిటి జలజాక్షిగారూ! ఏవిటీ హడావిడి!" అంది మహాలక్ష్మి.

"మీ అమ్మాయి చాలా అదృష్టవంతురాలండి! మొన్ననొచ్చి చూసి వెళ్లిన వాళ్లు మీ అమ్మాయి నచ్చిందంటూ కబురు పంపించారండి! ముహూర్తాలు పెట్టుకోవడానికి వస్తారంట! లక్ష్మిగారూ! మీకింత మంచి సంబంధం చూసి పెట్టినందుకు నాకో ఖరీదైన పట్టు చీర కొనిపెట్టాలండోయ్" అంది.

"దానికేం భాగ్యం! జలజాక్షిగారూ! ఈరోజు మీరు శుభవార్త చెప్పారు! ఈ విషయం అమ్మాయితో చెప్పి వస్తానుండండి!"అంటూ లోనికి పరుగులాంటి నడకతో వెళ్లింది మహాలక్ష్మి.



## అమితాబ్ సలహా

'బడేమియా-ఛోటేమియా' సినిమా విడుదల సందర్భంగా చేసిన ఇంటర్వ్యూలో 'బిగ్ బి' అమితాబ్ బచ్చన్ ఇలా అన్నాడు. 'ఆద్యంతం వినోదంగా సాగే ఈ సినిమా చూడ్డానికి మీ మెదళ్ళతో పనిలేదు కాబట్టి దాన్ని ఇంట్లో వదిలేసి వచ్చినా సినిమాని చక్కా ఎంజాయ్ చేయవచ్చు' అని.

## బాబీ డియోల్ విసుగు

చేసిన సినిమాలు 'బర్సాత్', 'ఔర్ ప్యార్ హోగయా'లు సరిగ్గా ఆడకపోయినా బిజీగానే వున్నాడు బాబీ డియోల్. ప్రతి సినిమా షూటింగు విదేశాల్లోనే తీస్తుంటే బోరు కొడుతోంది. ఫ్యామిలీతో ఫోన్లోనే మాట్లాడుకోవాల్సి వస్తోంది అని విసుక్కుంటున్నాడు కూడా. అలా కోప్పడితే ఎల్లా నాయనా! దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి. తర్వాత తీరిగ్గా గోళ్ళు గిల్లుకుంటూ ఫ్యామిలీతో కబుర్లు చెప్పుకోవచ్చు.

